DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 06-05-2026

## 'జనాగ్రహ సభ'ను విజయవంతం చేయండి

- రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి
- మైలార్ దేవ్ పల్లిలో బీజేపీ వాల్ రైటింగ్,సన్నాహక సమావేశం
- కాంగ్రెస్ మహిళా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపు



3

# అక్రమ 'రాతి' సామ్రాజ్యాలపై హైడ్రా పంజా

## గుట్టలను పిండి చేస్తున్న క్రషర్లు నేలమట్టం

- బడా బాబుల బినామీ దందాలకు చెక్
- ఒకే రోజు 4 చోట్ల మెరుపు దాడులు
- 8 క్రషింగ్ యూనిట్లు,3 భారీ ఆర్ఎంసీ ప్లాంట్ల ధ్వంసం

అక్రమ మైనింగ్ మాఫియా గుండెల్లో 'హైడ్రా'వణుకు పుట్టించింది.అనుమతులు లేకుండా ప్రకృతిని ధ్వంసం చేస్తూ,నిబంధనలను కాలరాస్తున్న అక్రమ క్రషింగ్ యూనిట్లపై హైడ్రా ఉక్కుపాదం మోపింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, మైనింగ్,రెవెన్యూ శాఖల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు.. మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో సునామీలా విరుచుకుపడ్డారు.ఈ భారీ ఆపరేషన్‌లో 8 క్రషింగ్ యూనిట్లు,3 రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్లు నేలమట్టమయ్యాయి.

రాజేంద్రనగర్,మే 05 డిడి 9 వార్త



6

## బ్యాంకులు, ఏటీఎంలలో భద్రత కట్టుదిట్టం



8

- అనుమానితులపై ప్రత్యేక నిఘా
- గోదావరిఖని సబ్‌డివిజన్‌లో విస్తృత తనిఖీలు

## అటవీశాఖపై అవినీతి ఆరోపణలు



7

- అటవీశాఖపై అవినీతి ఆరోపణలు
- తునికాకు బోనస్ పేరుతో దోపిడి
- గిరిజనుల ఆందోళన
- రేంజ్ స్థాయిలోనే అధికారులు గోల్‌మాల్ చేశారనే అనుమానాలు





# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

- **అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం**
- **తూతూ మంత్రంగా విద్యుత్ శాఖ పనులు**

**డీ డీ 9 వార్త, ములుగు :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కొంతమంది అధికారుల కారణంగా మీరు వారి పోతుంది. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజాపాలన 90 రోజుల కార్యక్రమంలో పరిష్కరించాలని ఆదేశాలు ప్రభుత్వం నుండి ఉన్నాయి. అయితే ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ శాఖ అధికారుల తీరు ఉప్పల్ విమర్శలకు దారితీస్తుంది. పనులు పరిపూర్ణంగా చేయాల్సింది బాధ్యత సంబంధిత ఏ ఈ పర్యవేక్షణలో జరగాల్సి ఉండగా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. 90 రోజుల పాలనలో గ్రామపంచాయతీ పరిధిలో డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, సమస్యలను గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల సమీపంలో రోడ్డు వెడల్పు చేసేందుకు మోడీ వేసి మరమ్మతులు చేపట్టారు. గ్రామంలో అంతర్గతంగా ఏడు సీసీ రోడ్లు వేసి ప్రజలకు సౌకర్యం కల్పించారు. గ్రామంలో ప్రధానంగా ఇంకా ఎస్సీ కాలనీ నుండి స్మశాన వాటిక వరకు 500 మీటర్ల సిసి రోడ్డు కావాలని, సింగపూర్ నుండి లంబాడి తండా వరకు మరో 500 మీటర్లు సిసి రోడ్డు కావాలని తెలిపారు. అలాగే నర్సింగాపూర్ నుండి బతుకమ్మ వరకు సిసి రోడ్డు వేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని గ్రామ సర్పంచ్ రాజేశ్వరి, గొర్రె ఓదెలు అధికారులను కోరారు.

**విద్యుత్ శాఖ అధికారులపై విమర్శలు**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నర్సింగాపూర్ గ్రామంలో అసంపూర్తి పనులు చేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిడ్ పోల్స్ సరిగా వేయకపోవడం, లూజుగా ఉన్న విద్యుత్ వైర్లను సక్రమంగా లాగకపోవడంతో ప్రమాదాలకు కారణభూతం కానున్నాయని ఆందోళన చెందుతున్నారు. లూజుగా ఉన్న విద్యుత్ వైర్లకు నామ మాత్రంగా మరమ్మతులు చేసిన కొద్ది సమయానికే విద్యుత్ వైర్లు గాలికి తగిలి మంటలు చెల్లరేగంతో బ్రతుకు జీవుడా అని అక్కడ ఉన్న ప్రజలు పరిగెత్తి గాయాల పాలయ్యారు.

**కాలిపోయిన డి టి ఆర్ ని ఏర్పాటు చేశారు**

నర్సింగాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే విద్యుత్తు సక్రమ రవాణా కోసం గ్రామస్తులు విద్యుత్ శాఖ అభ్యర్థించగా కాలిపోయిన డీటీఆర్ ను తీసుకు వచ్చి ఏర్పాటు చేసినట్లు ప్రజలు తెలిపారు. గ్రామంలోని ఒక వీధికి మరియు ఎస్సీ కాలనీకి విద్యుత్ సరఫరా చేసే డిటీ ఆర్ పై ఓవర్లోడ్ కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయి. దీనితో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అదనపు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు విన్నవించగా ఏర్పాటు చేసిన డి టి ఆర్ పనిచేయడం లేదు. దీనితో డి టి ఆర్ అలంకారప్రాయంగా ఉంది. డి టి ఆర్ పనిచేసేదే అయితే ఏర్పాటు చేసి ఎన్ని రోజుల వరకు కనెక్షన్ ఇవ్వకపోవడం లో అంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

**సింగిల్ ఫేస్ కరెంటు లక్ష్మీదేవి పేట నుండి ఇవ్వండి**

లక్ష్మీదేవి పేట సబ్ స్టేషన్ నుండి నర్సింగాపూర్ గ్రామానికి లంబడి తండ మీదుగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్ ద్వారా సింగల్



ఫేస్ కరెంటు సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో ఈ మార్గం గుండానే విద్యుత్తు సరఫరా చేసిన అధికారులు ఏ కారణం చేతను పట్వారి పల్లె మీదుగా వచ్చే విద్యుత్తు లైను ద్వారా సరఫరా చేస్తుండడంతో తమకు సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై సంబంధిత ఏ ఈ ని వివరణ కోరగా తాను లీవ్ లో ఉన్నానని దాటవేశారు.

**సమస్యలను పరిష్కరిస్తాం**
**లైన్మెన్ కృష్ణాకర్**

నర్సింగాపూర్ గ్రామానికి చెందిన విద్యుత్ సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని లైన్మెన్ కృష్ణాకర్ తెలిపారు. డి టి ఆర్ పనిచేసేదేనని కొన్ని టెక్నికల్ కారణాల వల్ల ఇంకా కనెక్షన్ ఇవ్వ లేదని ఆయన తెలిపారు.

# అరుణోదయ రామారావు ఆశయ సాధన కోసం కృషి చేస్తాం



**డిడి9వార్త / రామగుండం మే 6:**

అరుణోదయ రామారావు అమరత్వ స్ఫూర్తితో, సామాజిక మార్పు కోసం, రామారావు ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బతుకుల రాజన్న తెలిపారు.రామారావు 7వ వర్ధంతి

సందర్భంగా గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో అరుణోదయ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బతుకుల రాజన్న మాట్లాడుతూ... రాళ్లను కరిగించే రాగం తీసి రాజ్యాన్ని కబళించే గానం చేసి బతకంతా పాటతో పయనం చేసిన వర్గ పోరాటాన్ని మదినిండా తలచి పచ్చని అడివమ్మ గాయాలను, నెత్తురు పోసిన యాగాలను గానం చేసిన రామారావు అన్నకు జోహార్లు తెలియజేశారు. ప్రజల కష్టాల నుండి పురుడు పోసుకున్న ప్రజా కళలు, శ్రమ దోపిడీ లేని సమాజం కోసం సాధనంగా ఉంటామని ఆయన అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా కళాకారుల గొంతుకలను నొక్కుతూ నిర్బంధిస్తుందని, ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ ఎన్నికల వాగ్దానాలు విస్మరించారని, ఏటా రెండు కోట్ల కొలువులు, బ్లాక్ మనీ వెలికి తీసి జందన్ ఖాతాలో 15 లక్షల రూపాయల జామ, బేటి బచావో బేటి పడావో, ప్రభుత్వ రంగ సంస్థల, రైతు సంక్షేమం అనేక వాగ్దానాలు నీటి మూటలుగా మారాయని ఆయన అన్నారు.రాజ్యాంగంలోని లౌకిక విధానాలను, ప్రజాస్వామ్య విలువలను మోడీ సర్కార్ పాతర వేస్తుందని, ప్రశ్నించే గొంతులను నిర్బంధిస్తుందని ఆయన అన్నారు. కళ కళకోసం కాదు ప్రజల కోసం అని మహత్తర లక్ష్యం కోసం రామారావు తమ జీవితాన్ని ప్రజా జీవితంగా మలుచుకున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. జిల్లా నాయకులు ఈ నరేష్, ఐ రాజేశం, జీ మల్లేశం, అరుణోదయ జిల్లా సహాయ కార్యదర్శి జనగామ బానేష్, ఐ ఎఫ్ టీ యు నాయకులు ఎం కొమరయ్య,రాఘవాచారి, సంతోష్, అఫ్జల్, గంధం శ్రీనివాస్, వెంకటేష్,పోగుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్టమ్మ వద్ద స్వాగత తోరణం ఏర్పాటు చేయాలి

**డీ డీ 9 వార్త, ములుగు :**



ములుగు జిల్లా కేంద్రంలోని ప్రేమ్ నగర్ పరిధిలో గల ఘట్టమ్మ దేవాలయం సమీపంలో ఘట్టమ్మ దేవాలయం స్వాగత తోరణం ఏర్పాటు చేయాలని గుట్టమీద ముసలయ్య జాతర ప్రచార కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం కు వచ్చే భక్తజనానికి స్వాగతించేందుకు ఈ ఆశ నిర్మాణం చేపట్టాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు.



# మోడీ ‘జనాగ్రహ సభ’ను విజయవంతం చేయండి

- **రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి**
- **మైలార్‌దేవ్‌పల్లిలో బీజేపీ వాల్ రైటింగ్,సన్నాహక సమావేశం**
- **కాంగ్రెస్ మహిళా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపు**

**రాజేంద్రనగర్,మే 05 డిడి 9 వార్త**

ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లో భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్న భారీ బహిరంగ సభ ‘జనాగ్రహ సభ’ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీలో పార్టీ ఆధ్వర్యంలో ‘వాల్ రైటింగ్’(గోడ రాతల) కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కాటేదాన్ బీజేపీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశానికి శ్రీనివాస్ రెడ్డి, కార్యక్రమ ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటూ మహిళా వ్యతిరేక వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు.ముఖ్యంగా మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్ అనుసరించిన ద్వంద్వ నీతిని ప్రతి ఇంటికి, ప్రతి మహిళకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. 10న జరిగే సభకు నియోజకవర్గం నుండి భారీ ఎత్తున జనాన్ని సమీకరించాలని,పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న సానుకూలతను ఓట్లుగా మార్చుకునేలా కార్యాచరణ రూపొందించాలని కోరారు.

సభా విజయవంతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉండి జనాగ్రహ సభను చారిత్రాత్మక విజయవంతం చేయాలని కోరారు.పార్టీ నాయకులు రావుల భాస్కర్,సంతోష్‌గౌడ్,తలారి చిన్న,శ్రీకాంత్ రెడ్డి,సిహెచ్ వెంకటరమణ, నవారు మురళీధర్ రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఉడత లక్ష్మి, కె.బాబు,జయంతి,రమేష్ రెడ్డి,రాజు స్వామి,జి. రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ప్రజా పాలన ప్రగతి మార్గంలో పట్వారిపల్లె గ్రామపంచాయతీ

- రూ. 40 లక్షలతో సిసి రోడ్డు పనులు, సైడ్ డ్రయిన్ పనులు
- ప్రజలు, కారుల సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- పట్వారి సర్పంచ్ గుండ్ల సరిత రమేష్

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పట్వారి పల్లె గ్రామం ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమంలో ప్రగతి మార్గంలో దూసుకుపోతుంది. గ్రామ సర్పంచి గుండ్ల సరిత రమేష్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి రెడ్డి రజిత ల ఆధ్వర్యంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. 90 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రూ. 25 లక్షలతో ఐదు సిసి రోడ్లు ఏర్పాటు చేశారు. అలాగే రూపాయలు 15 లక్షలతో సైడ్ డ్రైనేజీ పనులను చేపడుతున్నారు. గ్రామంలో మురుగునీటి వ్యవస్థ లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడం జరుగుతుంది. రోడ్ల సమస్య లేకుండా త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వింటూ పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి సరిత రమేష్ ఆదాబ్ హైదరాబాద్ విలేఖరి తో మాట్లాడుతూ గ్రామ ప్రజలు అధికారుల సహకారంతో పట్వారి పల్లె గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె తెలిపారు.



## పెద్దకల్వాల బైపాస్ రోడ్డు మరియు గ్రంధాలయం నూతన పనులు పరిశీలించిన ఎమ్మెల్యే.

**డిడి9వార్త / పెద్దపల్లి మే 6:**

పెద్దపల్లి మండలంలోని పెద్దకాల్వల మీదుగా నూతన బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం స్థలాన్ని మరియు పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పాత గ్రంధాలయ భవనాన్ని తొలగించి నూతన భావన నిర్మాణం కోసం పర్శిలించడం జరిగింది..అనంతరం పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లి లో నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భావన నిర్మాణం కోసం పోలీస్ అధికారులతో కలిసి స్థలాన్ని పర్శిలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు...ఈ కార్యక్రమంలో డీసీపీ, ఏసీపీ,సీఐ,ఎస్ఐ మరియు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మరియు పలు గ్రామాల సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయఢంకా

- బండ్లగూడలో మిన్నంటిన సంబరాలు
- మోదీ నాయకత్వానికే పట్టం కట్టిన ప్రజలు
- జిల్లా కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్



**రాజేంద్రనగర్ మే 05 డిడి 9 వార్త**

మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన నేపథ్యంలో, బండ్లగూడ జాగీర్‌లో బీజేపీ శ్రేణులు భారీ ఎత్తున విజయోత్సవాలను నిర్వహించారు.స్థానిక బీజేపీ అధ్యక్షులు కొండె మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆరేమైసమ్మ దేవాలయం సమీపంలో జరిగిన ఈ వేడుకలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచా పేలుస్తూ,మిఠాయిలు పంచుకుంటూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు,కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ..ఈ విజయం ప్రధాని నరేంద్ర మోదీతో పాటు బీజేపీ సిద్ధాంతాలపై ప్రజలకు ఉన్న అచంచలమైన విశ్వాసానికి నిదర్శనమని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే బీజేపీని విజయపథంలో నడిపించాయని శేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో కూడా బీజేపీ జైత్రయాత్ర కొనసాగుతుందని,ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**సబ్ కా సాథ్ - సబ్కా వికాస్**

ప్రతి వర్గానికి న్యాయం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్న బీజేపీకి దేశవ్యాప్తంగా అప్రతిహత మద్దతు లభిస్తోందని నాయకులు స్పష్టం చేశారు.జై శ్రీరామ్, భారత్ మాతా కి జై నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది.ప్రజల ఆశయాల కోసం,ప్రజా సేవలో నిరంతరం కట్టుబడి ఉంటామని పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశాయి.రాష్ట్రకార్యవర్గ సభ్యులు భీమార్జున్ రెడ్డి,మహాలింగం, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్,మహిళా నాయకులు భువనేశ్వరి,భాగ్య,శివలీల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## సొసైటీ చైర్మన్ గా తిరిగి బాధ్యతలు స్వీకరించిన కుర్రి నాగేశ్వరరావు..

**మణుగూరు. మే 5 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది రోజుల క్రితం సొసైటీ పాలక వర్గాలను రద్దుచేసి వారి స్థానంలో ప్రత్యేక అధికారులను నియమించి వారి ద్వారా విధులను నిర్వహింపజేస్తోంది. అయితే సొసైటీ పాలక వర్గాలను మధ్యలో రద్దు చేయడం అనేది అనైతిక చర్య అని గత పాలక వర్గాలు కోర్టును ఆశ్రయించాయి. మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కెటిఆర్ కూడా ఈ యొక్క అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గత సొసైటీ పాలక వర్గాలను రద్దు చేయడం అప్రజాస్వామికమైన చర్య అని తెలియజేయడం జరిగింది. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించినటువంటి ప్రత్యేక అధికారులను రద్దుచేస్తూ మరల పాత పాలక మండలి నే కొనసాగించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో,మంగళవారం నాడు మణుగూరు సొసైటీ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా ఉన్నటువంటి దొడ్డ వెంకటేశ్వర్లు గత సొసైటీ చైర్మన్ గా పనిచేసినటువంటి కుర్రి నాగేశ్వరరావు ను ఆహ్వానించి మరల సొసైటీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అన్నదాతలకు మేలు చేయాలనే సదుద్దేశంతో, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారి ప్రోద్భలంతో గతంలో మణుగూరు మండల సొసైటీ అధ్యక్షుడిగా పని చేసినటువంటి నాకు మరొకసారి ఇలా అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. రైతు సోదరులకు మేలుచేసే విధంగా పనిచేసే అవకాశం మళ్ళీ వచ్చినందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇందుకోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలను తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దొండేటి రామ్ మోహనరావు, డైరెక్టర్ పిన్నమనేని మాధవి, సిఈఓ సునీల్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, వట్టం రాంబాబు, అడపా అప్పారావు,కమ్మపాటి శ్రీను, బుద్దుల ప్రసాద్,వనమాల రాంబాబు, సుతారి వెంకన్న, ఆవుల శ్రీనివాస్ మరియు సిబ్బంది గుంటుపల్లి రాఘవులు, ఆకిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో బంగారు భవిష్యత్తు!

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి- ఎమ్మెల్యే శ్రీ జారే ఆదినారాయణ




**అశ్వరావుపేట:మే05 (డిడి 9 వార్త)**

ఈ సమావేశంని ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీ జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ములకలపల్లి మండలంలో రైతు వారం కార్యక్రమం లో ఆయిల్ పామ్ మరియు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రోత్సహిస్తోంది, ములకలపల్లి మండలం లోని ఆయిల్ పామ్ సాగు 10 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో సాగు చేయాలి అని, మరియు నూతన ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం సంతోషాకరం అని అన్నారు, మరియు రైతులకు బిందు సేద్యంపై 90 నుండి 100 శాతం సబ్సిడీతో పాటు, మొక్కలు నాటిన మొదటి నాలుగు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చులను ప్రభుత్వం భరిస్తుంది. అంతేకాకుండా, ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కోకో, జాజికాయ వంటి ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతులు ఏడాది పొడవునా అధిక, సుస్థిర ఆదాయాన్ని పొందుతున్నారు అని తెలిపారు ఈ కార్యక్రమములో వ్యవసాయ మరియు ఆయిల్ పామ్ నర్సరీ ఉద్యోగులు , రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు , బత్తుల అంజి ,ములకలపల్లి సర్పంచ్, తెలంగాణ ఆయిల్ ప్యాడ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, అధిక సంఖ్యలో రైతులు ,తదితరులు పాల్గొన్నారు.....

# టి బి జి కె ఎస్ చొరవతో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా సింగరేణి కార్మికులకు గ్యాస్ సరఫరా...

- **రాష్ట్ర HPCL సేల్స్ ఆఫీసర్ పవన్ కు కృతజ్ఞతలు తెలిపిన ఏరియా టి బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**
- **కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం నిస్వార్థంగా సేవలందిస్తున్న నాగెల్లి పై వెల్లువెత్తుతున్న అభినందనలు..**





**మణుగూరు. మే 5 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు సింగరేణి ఏరియాకు హెచ్.పి గ్యాస్ సిలిండర్ ల సరఫరా కొన్ని రోజుల నుంచి సక్రమంగా లేకపోవడం వల్ల కార్మికులు వారి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందుల పై తెలంగాణ రాష్ట్ర హిందుస్థాన్ పెట్రోలియం సేల్స్ ఆఫీసర్ పవన్ దృష్టి సారించడం పట్ల ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏరియా నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధన కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేసే ఏరియా కార్మికులకు హెచ్.పి గ్యాస్ సరఫరా కొన్ని రోజుల నుంచి సక్రమంగా లేదని, దానివల్ల ఏరియా కార్మికులు వారి కుటుంబ సభ్యులు పడుతున్న తీవ్రమైన ఇబ్బందులను వివరిస్తూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర హిందుస్థాన్ పెట్రోలియం సేల్స్ ఆఫీసర్ కు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేయడం జరిగిందని, అందుకు గాను స్పందించిన రాష్ట్ర హెచ్. పి సేల్స్ అధికారి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి మంగళవారం నాడు సింగరేణి కార్మిక కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ లు పంపిణీ చేయడం సంతోషకరమైన అంశం అని ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ కో ఆపరేటివ్ ఏజెన్సీ ద్వారా సింగరేణి ఏరియాకు వచ్చిన డొమెస్టిక్ సిలిండర్లలో జరిగిన అవకతవకల వల్ల నేడు కార్మిక కుటుంబాలు మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకు కారకులను గుర్తించి వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సేల్స్ ఆఫీసర్ మణుగూరు ఏరియా పర్యటనకు త్వరితగతిన వచ్చి గ్యాస్ సిలిండర్ ల సరఫరా లో పక్కదారి పట్టిన సిలిండర్ల వ్యవహారం త్వరితగతిన తేల్చి ఏరియాకు గ్యాస్ సరఫరా సక్రమంగా పంపిణీ చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. ఆన్ లైన్ ద్వారా పే మెంట్ చేసి గ్యాస్ కోసం ఎదురు చూసే కార్మికులు సుమారు 100కు పైగా ఉన్నారని వారికి కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా గ్యాస్ సిలిండర్ ల సరఫరా చేయాలని ఆయన తెలిపారు. కార్మికుల ఇంటికి గ్యాస్ సరఫరా చేస్తామని కార్మికుల నుంచి గ్యాస్ రిజిస్ట్రేషన్ నెంబర్ లను తీసుకొని ఆ నెంబర్ల పేరిట గ్యాస్ సిలిండర్ లు కొంతమంది డ్రా చేసుకున్నట్టు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయని అలాంటి వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చేసిన విజ్ఞప్తుల పై అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ ప్రత్యామ్నాయ ఏర్పాట్ల లో ముందుకు వచ్చి ఏరియా కార్మిక వర్గానికి గ్యాస్ సిలిండర్ లు పంపిణీ చేయడం సంతోషకరమైన అంశం అని ఈ సందర్భంగా వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక సేవే పరమవధిగా భావించి నిరంతరం కార్మిక సంక్షేమం కోసం నిస్వార్థ సేవలు అందిస్తున్న మణుగూరు ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు కు కార్మిక వారి కుటుంబ సభ్యుల నుంచి సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.




# పిడుగుపాటుకి గురైన బాధిత కుటుంబానికి అండగా లైన్స్ క్లబ్

**మే 5 డిడి9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం ముసలమడుగు గ్రామానికి చెందిన పూజారి రమేష్ లలిత నివాస గృహం ఇటీవల పిడుగుపాటుకి గురై ఖాళీ బూడిదైన సంగతి పాఠకులకు విధితమే ఈ సందర్భంగా మంగళవారంనాడు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి 50 కేజీల బియ్యం వంట్ట సామాగ్రి బట్టలు తో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ మాజీ సర్పంచ్ వరలక్ష్మి కాంగ్రెస్ నాయకులు తెల్లం హరి కృష్ణ లయన్స్ క్లబ్ నెంబర్స్ సర్పంచులు మట్ట వెంకటేశ్వర్లు కంగాల వెంకటేష్ తునికి కామేష్ పర్ణశాల ఉప సర్పంచ్ వాగే శ్రీధర్ మాజీ ఎంపీటీసీ తెల్లం భీమరాజు వార్డు నెంబర్లు సవలం భద్రయ్య వాగే అల్లేష్ సకినం వెంకటరమణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**మణుగూరు. మే 5 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సుమారు లక్ష రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం నాడు మణుగూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించే ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, హరి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు శ్రీకారం

- **జూలై 6,7,8 తేదీల్లో జట్ల నమోదు,– 11,12,13 తేదీల్లో పోటీలు**
- **పస్రా ఎస్సై తాజుద్దీన్**



**గోవిందరావుపేట,మే 5(డిడి 9 వార్త)**

యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు పస్రా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు పస్రా ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో జూలై 6, 7, 8 తేదీల్లో జట్ల రిజిస్ట్రేషన్ నిర్వహించి, జూలై 11, 12, 13 తేదీల్లో మండల స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో, పస్రా సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ యువతకు తమ ప్రతిభ చాటుకునే మంచి వేదికగా ఈ పోటీలు నిలుస్తాయని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు తమ పేర్లను పస్రా పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లకు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, పోలీస్ శాఖతో ప్రజల సత్సంబంధాలు మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. పాల్గొనదలచిన జట్లు తమ గ్రామ పోలీసు అధికారులను సంప్రదించాలని అన్నారు.

# శ్రామిక విముక్తి ప్రదాత కార్ల్ మార్క్స్

- **సిపిఎం నేత బి. వెంకటయ్య**
- **కాటేదాన్ చౌరస్తాలో ఘనంగా మార్క్స్ 208వ జయంతి వేడుకలు**



**రాజేంద్రనగర్,మే 05 డిడి 9 వార్త**

ప్రపంచ గతిని మార్చిన మహోన్నత సిద్ధాంతకర్త, కష్టజీవుల విముక్తి ప్రదాత కామ్రేడ్ కార్ల్ మార్క్స్ అని సిపిఎం నేత బి.వెంకటయ్య కొనియాడారు.మంగళవారం రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ చౌరస్తాలో మార్క్స్ 208వ జయంతి వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ..ప్రపంచ చరిత్రలో అరుదైన మేధావిగా నిలిచిన మార్క్స్,శ్రమ దోపిడీ గుట్టు విప్పి వేతన బానిసత్వం నుంచి విముక్తి పొందే మార్గాన్ని ప్రపంచానికి చూపారని పేర్కొన్నారు. ఎన్నో కష్టాలను అనుభవించినా, శ్రామిక జన చైతన్యమే ధ్యేయంగా ఆయన పోరాడారని గుర్తు చేశారు. కేవలం సిద్ధాంతాలు చెప్పడమే కాకుండా,సమ సమాజ స్థాపన కోసం ఆచరణాత్మక పోరాట మార్గాన్ని అందించిన విశ్వమానవుడు మార్క్స్ అని శ్లాఘించారు.ప్రస్తుత సమాజంలో మార్క్స్ భావజాలం ఎంతో అవసరమని,ఆయన ఆశయమైన దోపిడీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కదంతొక్కాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం, సీఐటీయూ నాయకులు దీపక్,ప్రవీణ్,సచిన్, శశికాంత్,రాహుల్,ఇమ్రాన్, లతీఫ్,సాంసంగ్,చంద్రయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



# చిన్న బండిరేవులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

- పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

**మే 5 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం చిన్న బండిరేవు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారోత్సవం కార్యక్రమం జరిగింది. ఉద్యానా పంటల సాగు మరియు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుదల కు ప్రత్యామ్నాయలు పంటల సాగు మన నియోజకవర్గంలో కూడా పంటలు పండించాలని రైతులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా తెల్లం వెంకటరావు మాట్లాడుతూ రైతులు దిన దిన అభివృద్ధి చెందాలని అధికారుల సమన్వయంతో రైతులు ముందుకు వెళ్లి పంటలు సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు



# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో టీవీకే చీఫ్ జోసెఫ్ విజయ్ చిత్రపటానికి పాలాభిషేకం...

**మణుగూరు. మే 5 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ కూడలిలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యం లో, సోమవారం వెలువడిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు టీ వి కే అధినేత జోసెఫ్ విజయ్ దళపతి ముఖ్య మంత్రి పీఠం దక్కించుకున్న సందర్భంగా మండలంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ యువజన సంఘం నాయుకులు విజయ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కులాలు, మతాలు,ప్రాంతాలు మరీ ముఖ్యంగా భాషా బేధాల ఆధిపత్యంతో దీర్ఘకాలంగా అతలాకుతలం అవుతున్న తమిళనాడు రాజకీయాలపై జెన్ జెడ్ తరం తమ ముద్ర వేసింది. కొన్ని దశాబ్దాల తర్వాత సినీ నటుడు విజయ్ తమిళనాడు రాజకీయాల్లోని ద్రావిడ ఆధిపత్యాన్ని చేదించారన్నారు. ఒక ఆటో డ్రైవర్, కార్ డ్రైవర్ కుమారుడుకి అసెంబ్లీ టిక్కెట్లు ఇచ్చి గొప్ప నిర్ణయం తీసుకోని వాళ్ళను అసెంబ్లీకి పంపించిన ఘనత ఒక్క విజయ్ కి మాత్రమే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులు చుంచు రామ మూర్తి, కోశాధికారి గద్దల రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ, ఆర్గనైజర్ చెట్టి సురేష్, మీడియా విభాగం అధ్యక్షులు జూపెల్లి కిరణ్,సంయుక్త కార్యదర్శి చుంచు ప్రవీణ్, మేకల అంజిబాబు,కొమ్ము రాంబాబు, మిరియాల బాలకృష్ణ, నంద్రు జానకిరామ్, వెంకటేశ్వర్లు, మందా రాంబాబు పాల్గొన్నారు.







# అక్రమ 'రాతి' సామ్రాజ్యాలపై హైడ్రా పంజా

- గుట్టలను పిండి చేస్తున్న క్రషర్లు నేలమట్టం
- బడా బాబుల బినామీ దందాలకు చెక్
- ఒకే రోజు 4 చోట్ల మెరుపు దాడులు
- 8 క్రషింగ్ యూనిట్లు,3 భారీ ఆర్ఎంసీ ప్లాంట్ల ధ్వంసం

**రాజేంద్రనగర్,మే 05 డిడి 9 వార్త**

అక్రమ మైనింగ్ మాఫియా గుండెల్లో 'హైడ్రా 'వణుకు పుట్టించింది.అనుమతులు లేకుండా ప్రకృతిని ధ్వంసం చేస్తూ,నిబంధనలను కాలరాస్తున్న అక్రమ క్రషింగ్ యూనిట్లపై హైడ్రా ఉక్కు పాదం మోపింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, మైనింగ్,రెవెన్యూ శాఖల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు.. మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో సునామీలా విరుచుకుపడ్డారు.ఈ భారీ ఆపరేషన్‌లో 8 క్రషింగ్ యూనిట్లు,3 రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్లు నేలమట్టమయ్యాయి.

**ప్రకృతిపై రాక్షస గండం**

ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని గౌలిదొడ్డి,వట్టినగులపల్లి, గోపన్నపల్లి,శంషాబాద్‌లోని కొత్వాల్‌గూడ ప్రాంతాల్లో ఏళ్లుగా ఈ అక్రమ దందా సాగుతోంది. సహజసిద్ధమైన కొండలను,గుట్టలను డైనమైట్లతో పేలుస్తూ చిట్టడవులను తలపించే ప్రాంతాలను మైనింగ్ మాఫియా ఎడారిగా మార్చేసింది.పీసీబీ నిబంధనలు పాటించకుండా, రాత్రింబవళ్లు క్రషింగ్ చేస్తూ గాలిని కలుషితం చేస్తున్న ఈ యూనిట్లపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు.

**నేలమట్టమైన ప్రధాన ప్లాంట్లు**

భవిష్యత్తులో అక్కడ మళ్ళీ కార్యకలాపాలు సాగించకుండా భారీ యంత్రాలను,మిల్లింగ్ పరికరాలను హైడ్రా ధ్వంసం చేసింది.కూల్చివేతలకు గురైన వాటిలో,భగత్ సింగ్ స్టోన్ క్రషర్,ఎస్వికే,పరమేశ్వర్ స్టోన్,పృథ్వీ,గ్రేట్ ఇండియా మైనింగ్,ఆర్ మిల్లర్,తిరుమల మెటల్ ఇండస్ట్రీ.లైసెన్స్ లేకుండా నడుస్తున్న అల్ట్రాటెక్,ఏసీసీ,బీఎస్ఆర్ రెడీమిక్స్ ప్లాంట్లు.

**బినామీల ముసుగు - బడా బాబుల అండ**

ఈ అక్రమ వ్యాపారాల వెనుక రాజకీయ పలుకుబడి ఉన్న బడా బాబుల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది.శంషాబాద్ కొత్వాల్‌గూడలో దాదాపు 16 ఎకరాల విస్తీర్ణంలో,7 ఎకరాల మేర ఉన్న కొండలను తిరుమల మెటల్ ఇండస్ట్రీ నామరూపాలు లేకుండా చేసేసింది.కనీసం లీజు పత్రాలు గానీ,సరైన అడ్రస్ గానీ లేకుండా బినామీల పేర్లతో ఈ దందాను నడిపిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.పీసీబీ ఇచ్చిన స్టే నోటీసులను కూడా బేఖాతరు చేయడంతో,హైడ్రా జెసిబీలతో రంగంలోకి దిగి సర్వం తుడిచిపెట్టేసింది.

**పర్యావరణ ప్రేమికుల హర్షం**

కొండలను కాజేస్తూ, పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్న అక్రమార్కులపై హైడ్రా తీసుకున్న ఈ సంచలన నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. మిగిలిన 10 ఆర్ఎంసీ ప్లాంట్లను కూడా త్వరలోనే తొలగిస్తామని అధికారులు హెచ్చరించారు." ప్రకృతి విధ్వంసం చేస్తే ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని" ఈ చర్యతో హైడ్రా స్పష్టమైన సంకేతాలు పంపింది.

## ఏఐటీయూసీ నగర అధ్యక్షుడిగా అబ్దుల్ కరీం,

# ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్ ఏకగ్రీవ ఎన్నిక

- రామగుండం నగర సమితి 3వ మహాసభలు ముగింపు – 17 మంది కార్యవర్గం ఎన్నిక

**పెద్దపల్లి బ్యూరో, మే 05 (డిడి9 వార్త):**

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర సమితి 3వ మహాసభలు ఎన్‌టీపీసీ కృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాండ్ర సదానందం, కడారి సునీల్ హాజరై మాట్లాడారు.

పారిశ్రామిక ప్రాంతాల్లో అసంఘటిత కార్మికులు కనీస వేతనాలు లేకుండా దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుమస్తాలు, పెట్రోల్ బంక్, హోటల్, రెస్టారెంట్, దాబాలు, నిర్మాణ కార్మికులు, ప్లంబర్లు, ఎలక్ట్రిషన్లు, పేపర్, కొవ్వొత్తుల తయారీ, ఇటుక బట్టీలు, లోడింగ్–అన్‌లోడింగ్ కార్మికులు వంటి అనేక వర్గాల కార్మికులకు ఏఐటీయూసీ అండగా ఉండాలని సూచించారు.

కార్మిక హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేపట్టాలని, సంస్థను మరింత బలోపేతం చేయాలని, ప్రతి సమస్యపై కార్యాచరణ రూపకల్పన చేయాలని నగర కమిటీ నాయకులకు సూచించారు. జిల్లా, రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి కార్మిక వర్గం





కృషి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ రామగుండం నగర సమితి నూతన కార్యవర్గాన్ని 17 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగర అధ్యక్షుడిగా అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రెడపాక లక్ష్మన్, వైనాల రవి, సహాయ కార్యదర్శులుగా ఓదెల రమేష్, కలికోట సతీష్ కుమార్, కోశాధికారిగా ఐలక్క ఎన్నికైనట్లు నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాంసాని శంకర్, షేక్ మసూద్, పులిపాక విజయలక్ష్మి, శేఖర్, పాకలపాటి నాగమణి, కాసిపేట రాజేశ్వరి, జుల లక్ష్మి, బోగే వందన, పిట్టల అమూల్య, సకటం రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యుల జన్మదిన వేడుకల్లో అధ్యక్షులు కిషన్..

**ఖమ్మం: మే 05 (డిడి 9 వార్త)**

గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్ర సలహాలు సూచనల మేరకు ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో ఈరోజు పాలకవర్గ సభ్యులు ఇద్దరు వ్యక్తులు జన్మదిన సందర్భంగా గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ మరియు వైస్ ప్రెసిడెంట్ పాషాకి ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆఫీస్ దగ్గర ఘనంగా ఇద్దరికీ ఘనంగా శాలవతో సత్కారం కేక్ కటింగ్



చేపియడం జరిగినది గౌరవ అధ్యక్షులు ఉపేంద్ర వైస్ ప్రెసిడెంట్ పాషా ఇద్దరు జన్మదిన సందర్భంగా పెద్ద మనసుతో మూడు అనాధాశ్రమాలకి ఐదు క్వింటాలు రైస్ ప్యాకెట్స్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు గౌరవ సలహాదారుల వెంపటి వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్ భద్రం మరో వైస్ ప్రెసిడెంట్ గిరి ట్రెజరర్ సైదులు సెక్రటరీ జానీ జాయింట్ సెక్రెటరీ నరసింహారావు హనుమంతు రామ్మూర్తి మాజీ ట్రెజరర్ నవీన్ ఈసీ మెంబర్స్ వద్ల కొండ శీను, వెంకటేష్, శ్రీకాంత్, ఫయాజ్ ,అంజి ,దిలీప్, దుర్గారావు, వీరబాబు, రాంబాబు ,జి రమేష్ ,అన్వర్ పాషా , కార్తీక్ రమేష్ బాబు ,లక్ష్మణ్ అనేకమంది కార్మికులు పాల్గొనడం జరిగినది .




# అటవీశాఖపై అవినీతి ఆరోపణలు

- **తునికాకు బోనస్ పేరుతో దోపిడి**
- **గిరిజనుల ఆందోళన**

**ఏటూరునాగారం క్రైమ్, మే 05 (డీడీ9 వార్త):**
అటవీశాఖలో తునికాకు బోనస్ నిధుల దుర్వినియోగంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏడాది క్రితమే ప్రభుత్వం విడుదల చేసిన బోనస్ నిధులు ఇప్పటికీ కూలీలకు అందకపోవడంతో గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేంజ్ స్థాయిలోనే అధికారులు గోల్‌మాల్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

లింగాల, కొడిశల, బొల్లెపల్లి, ఒడ్డుగూడెం ప్రాంతాల గిరిజనులు పస్రా రేంజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అలాగే బంజర, గంగారం, తాడ్వాయి ప్రాంతాల్లో కూడా కూలీలు ఆందోళనకు దిగారు. సీపీఎం నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు.

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు తుమ్మ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ— ప్రభుత్వం విడుదల చేసిన బోనస్ డబ్బులు కూలీలకు చేరకపోవడం వెనుక అధికారుల నిర్లక్ష్యం లేదా అవినీతి ఉందని ఆరోపించారు. పలుమార్లు ఆందోళనలు చేసినప్పటికీ అధికారులు కేవలం హామీలకే పరిమితమయ్యారని విమర్శించారు.



గ్రామస్థుల వివరాల ప్రకారం, తునికాకు సేకరణ ద్వారా ఒక్కో కూలీ రోజుకు ₹1500 నుంచి ₹3000 వరకు సంపాదిస్తారు. ఒక చిన్న గూడెంలోనే వారానికి ₹50 లక్షల నుంచి ₹80 లక్షల వరకు ఆదాయం వస్తుండగా, పెద్ద గూడెల్లో అది కోటి రూపాయలకు చేరుకుంటుంది. ఇలాంటి కీలక ఆదాయంపై వచ్చే బోనస్ నిలిపివేయడం కూలీల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని వారు అంటున్నారు. "అడవిలో కష్టపడి ఆకులు తెచ్చే మా శ్రమను అధికారులు దోచుకుంటే, మా కడుపు మంట వారికి తగులుతుంది" అంటూ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంఘం జిల్లా నాయకుడు దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ— వెంటనే బోనస్ చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళనల్లో మహిళలు, యువకులు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



# బుచ్చంపేటలో అభయాంజనేయ స్వామికి ఘన అభిషేకం

**మంగపేట మే 05డీడీ 9 వార్త**
మంగపేట మండలం బుచ్చంపేట గ్రామంలో మంగళవారం రోజు అభయాంజనేయ స్వామికి ఘనంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సమ మల్లారెడ్డి దంపతులు ఆధ్వర్యంలో విశేషంగా నిర్వహించడం జరిగింది. స్వామివారికి పూలు, పాలు, పెరుగు, పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం పరిసరాలు పూలతో అలంకరించబడగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి దర్శనం పొందారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి వేల్పుల సురేష్, బొమ్మనబోయిన గోపి, అచ్చ రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే అంజన్న స్వామి భక్తులు 100 మందికి పైగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు స్వామివారికి నైవేద్యాలు సమర్పించి,




గ్రామంలో శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు. ఈ వేడుక గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.




# ఎన్టీపీసీ రామగుండంలో జెమ్–2026 ఘనంగా ప్రారంభం

- **బాలికల సాధికారతకు కొత్త దిశ – ఉత్సాహంగా ప్రారంభోత్సవ కార్యక్రమం**

**పెద్దపల్లి బ్యూరో, మే 05 (డిడి9 వార్త):**
ఎన్టీపీసీలో గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జెమ్)-2026 కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కాకతీయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవం బాలికల సాధికారత, విద్య మరియు అవకాశాల ప్రాధాన్యతను ప్రతిబింబిస్తూ ఉత్సాహభరితంగా జరిగింది.

కార్యక్రమం ముఖ్య అతిథులు, గౌరవ అతిథుల రాకతో ప్రారంభమై వారికి పుష్పగుచ్ఛాలు, మొక్కలతో స్వాగతం పలికారు. అనంతరం




సాంప్రదాయ దీపప్రజ్వలన, ఎన్టీపీసీ గీతంతో కార్యక్రమానికి స్ఫూర్తిదాయక వాతావరణం ఏర్పడింది.

ఈ సందర్భంగా జెమ్-2025 కార్యక్రమంపై రూపొందించిన వీడియోను ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హోఎచ్ఆర్ తన ప్రారంభ ప్రసంగంలో బాలికల సమగ్రాభివృద్ధి కోసం ఎన్టీపీసీ కట్టుబాటును వివరించారు.

బాలభవన్ విద్యార్థుల స్వాగత నృత్యం, 2019 జెమ్ బ్యాచ్ విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత రంగు తెచ్చాయి. 2019 బ్యాచ్ సాధించిన విజయాలను గుర్తిస్తూ వారికి సన్మానం నిర్వహించారు.

అదే బ్యాచ్‌కు చెందిన అభిగ్న తన అనుభవాలను పంచుకుంటూ జెమ్ కార్యక్రమం తన జీవితంలో తీసుకువచ్చిన మార్పులను వివరించారు. బాలభవన్ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం ద్వారా వారికి ప్రోత్సాహం అందించారు.

ముఖ్య అతిథి తన ప్రసంగంలో బాలికల సాధికారతకు ఎన్టీపీసీ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు దేశ నిర్మాణంలో కీలకమని అన్నారు.

కార్యక్రమం చివరగా కొత్తగా ఎంపికైన విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసి, గ్రూప్ ఫోటోలతో మధుర క్షణాలను నిలిపారు. ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.

జెమ్-2026 ప్రారంభోత్సవం మరో విజయవంతమైన అధ్యాయానికి నాంది పలుకుతూ బాలికల భవిష్యత్తు కోసం ఎన్టీపీసీ కట్టుబాటును మరోసారి చాటిచెప్పింది.



# దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**మంగపేట మే 05డీడీ 9 వార్త**
ములుగు జిల్లా: బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఏటూరు నాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలో నిర్వహించిన పల్లెపాటి దేవేందర్ రావు దశదినకర్మలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవేందర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం ఆయన కుమారుడు పల్లెపాటి సంతోష్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణ, కాకులమర్రి ప్రదీప్ రావు, ఎండి వలీ బాబా, చిట్టిమల్ల సమ్మయ్య, యలవర్తి శ్రీనివాసరావు, తాహెర్ బాబా, ఏజాస్ అక్బర్ తదితరులు పాల్గొని దేవేందర్ రావుకు నివాళులు అర్పించారు.

# ఎస్‌సి కార్పొరేషన్ స్వయం ఉపాధి రుణాల కోసం మే 6న ఇంటర్వ్యూలు

- **అభ్యర్థులు అవసరమైన ఒరిజినల్ పత్రాలతో హాజరు కావాలి – కమిషనర్ జె. అరుణశ్రీ**

**పెద్దపల్లి బ్యూరో, మే 05 (డిడి9 వార్త):**
రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే 6వ తేదీ బుధవారం ధృవీకరణ పత్రాల పరిశీలనతో పాటు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమిషనర్ జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కాపీతో పాటు కులం, ఆదాయం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యార్హతల ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులు ఉదయం 10.30 గంటలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో హాజరు కావాలని కోరారు.



# ఘనంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహణ

**గోవిందరావుపేట, మే 5 (డిడి 9 వార్త)**

పస్రా గ్రామపంచాయతీలో మంగళవారం నాడు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (ఎన్‌పీడీసీఎల్) పస్రా సెక్షన్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భూక్య సుమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా డివిజనల్ ఇంజనీర్ (డీఈ) నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డీఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణ, భద్రతా ప్రమాణాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇళ్లలో, పాఠశాలల్లో, వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ వినియోగంలో నిర్లక్ష్యం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా రైతులు మోటార్లు, బోర్లు, పంపుసెట్ల వద్ద విద్యుత్ పరికరాలను వినియోగించే సమయంలో భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ఐఎస్ఐ గుర్తింపు పొందిన విద్యుత్ పరికరాలనే వినియోగించాలని, పాతబడిన వైర్లు, లూజ్ కనెక్షన్లు వెంటనే మార్చాలని, తడి చేతులతో స్విచ్‌లు, ప్లగ్‌లు తాకరాదని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపోయిన విద్యుత్ తీగల వద్దకు పిల్లలను రానివ్వకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ లోపాలు, ప్రమాద సూచనలు గమనించిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు లేదా 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

ఏడీ వేణుగోపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ భద్రతపై ప్రతి కుటుంబం బాధ్యతతో వ్యవహరించాలని, అక్రమ కనెక్షన్లు, నాసిరకం పరికరాలు వినియోగించడం వల్ల జరిగే నష్టాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏఈ దేవ్ సింగ్ విద్యుత్ వినియోగంలో పాటించాల్సిన పలు సూచనలను ప్రజలకు వివరించారు.

కార్యక్రమం అనంతరం విద్యుత్ ప్రమాదాల నివారణ, భద్రతా చర్యలపై కరపత్రాలను గ్రామస్థులకు పంపిణీ చేశారు. ఈ అవగాహన సదస్సులో విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచందర్, విద్యుత్ లైన్మెన్ మొగిలి వేణు రెడ్డి, తిరుపతి రెడ్డి, ఉపసర్పంచ్ సప్పిడి సంజన, కార్యదర్శి సతీష్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, రైతులు, విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ ప్రజల భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని సర్పంచ్ భూక్య సుమలత తెలిపారు. "అప్రమత్తతే విద్యుత్ ప్రమాదాలకు అడ్డుకట్ట" అని అధికారులు స్పష్టం చేశారు.



# మంత్రి సీతక్క పర్యటన విజయవంతం చేయండి

- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు: పాలడుగు వెంకటకృష్ణ పిలుపు**

**గోవిందరావుపేట, మే 5 (డిడి 9 వార్త)**

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గోవిందరావుపేట మండలానికి రానున్న సందర్భంగా, సీతక్క పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నేడు (0605 2026, బుధవారం) ఉదయం 9 గంటలకు గోవిందరావుపేట మండల కేంద్రంలోని ఎఫ్‌సీఐ గోదాంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క,తో పాటు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ హాజరుకానున్నారు. కావున రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, గ్రామ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అలాగే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాలడుగు వెంకటకృష్ణ కోరారు.





# బ్యాంకులు, ఏటీఎంలలో భద్రత కట్టుదిట్టం

- **గోదావరిఖని సబ్‌డివిజన్‌లో విస్తృత తనిఖీలు – పోలీసుల సూచనలు**



**పెద్దపల్లి బ్యూరో, మే 05 (డిడి9 వార్త):**

గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని బ్యాంకులు మరియు ఏటీఎం కేంద్రాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు ఏసీపీ మడత రమేష్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. ఏసీపి పర్యవేక్షణలో గోదావరిఖని 1, 2 టౌన్, రామగుండం, మంథని సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు మరియు ఏటీఎం కేంద్రాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, మంథని సీఐ రాజు, రామగుండం సీఐ కృష్ణకుమార్‌లు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు. తనిఖీల సమయంలో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి వారి వివరాలను సేకరించారు. బ్యాంకులు మరియు ఏటీఎం కేంద్రాల్లో అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయా, హై రిజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేస్తున్నాయా అనే అంశాలను పరిశీలించారు. అలాగే సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను కూడా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను సులభంగా గుర్తించవచ్చని, అనుమానాస్పద కదలికలను పర్యవేక్షించడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని పోలీస్ అధికారులు బ్యాంకు నిర్వాహకులకు తెలిపారు. బ్యాంకుల భద్రత కోసం సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు, సరిపడా లైటింగ్, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు వంటి చర్యలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. బ్యాంకు ఆవరణ మొత్తం కవరయ్యేలా కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు స్ట్రాంగ్ రూమ్ భద్రతను పటిష్టంగా పాటించాలని పేర్కొన్నారు. అలాగే అనుమానాస్పదంగా ఎక్కువసేపు తిరిగే వ్యక్తులను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, నగదు ఉపసంహరణ సమయంలో కస్టమర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని బ్యాంకు అధికారులకు సూచించారు.

# మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే విజయం సాధ్యం

- **స్వశక్తి మహిళలకు టైలరింగ్ శిక్షణ పూర్తి – ధృవీకరణ పత్రాల పంపిణీ**



**పెద్దపల్లి బ్యూరో, మే 05 (డిడి9 వార్త):**

మహిళలు తాము ఎంచుకున్న రంగంలో ఎదగాలంటే ఆ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ అన్నారు. విద్యార్థుల యూనిఫామ్ కుట్టడంలో నైపుణ్యం పెంపొందించేందుకు మెప్మా మరియు ఏపి ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో జమ్మికుంటలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న 50 మంది స్వశక్తి మహిళలకు మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... టైలరింగ్ వృత్తిలో ఉన్న మహిళలను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఈ శిక్షణను అందించామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు యూనిఫామ్ కుట్టడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి ఆర్డర్లు కల్పిస్తుందని చెప్పారు. అర్హత కలిగిన స్వశక్తి మహిళలు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మెప్మా ఆధ్వర్యంలో అవసరమైన సహాయం ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. అందువల్ల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, మెప్మా టీ ఎం సి మౌనిక, సిఓలు, ఎపి ప్రొడక్టివిటీ కౌన్సిల్ కోఆర్డినేటర్ శరత్ కుమార్ పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసి సమస్యలు వివరించిన ఎమ్మెల్యే పల్లా

- **మొక్కజొన్న కొనుగోళ్లు నిలిచి రైతుల ఆందోళన**



**జనగామ మే 5 (డిడి 9వార్త )బ్యూరో**

జనగామ జిల్లా యశ్వంత్‌పూర్ గ్రామంలో మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమై నెల రోజులు గడిచినా ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు జరగకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామరావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి యశ్వంత్‌పూర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్థానిక సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రం వద్ద సుమారు 17 వేల క్వింటాళ్ల మొక్కజొన్న కుప్పలుగా పేరుకుపోయినా, భారదన్ (బిల్లింగ్) లేకపోవడం, గన్నీ సంచులు సరఫరా లేకపోవడం వల్ల కొనుగోళ్లు నిలిచిపోయాయని రైతులు తెలిపారు. నర్మేట, తరిగొప్పుల ప్రాంతాల నుంచి అధిక ఖర్చుతో ధాన్యం తీసుకొచ్చిన రైతులు స్పందన లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కొనుగోలు చేసిన సుమారు 13 వేల క్వింటాళ్లకు కూడా చెల్లింపులు జరగలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నీడిగొండ ప్రాంతం నుంచి వచ్చిన లారీలు కూడా కేంద్రం వద్దే నిలిచిపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఈ సందర్భంగా కేటీఆర్ రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మహిళా రైతులు ఉపేంద్రమ్మ, విజయలక్ష్మి, నాగరాణి తమ పంటను రోజుల తరబడి కేంద్రం వద్ద ఉంచినా కొనుగోలుu జరగకపోవడంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. రైతుల సమస్యలను విన్న కేటీఆర్ వెంటనే మార్క్‌ఫెడ్ ఎండీతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ చెల్లింపులను త్వరగా విడుదల చేయాలని అధికారులకు సూచించారు.




# బోనకల్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

- **హిందువులు కలిసికట్టుగా ముందుకు సాగాలి**
- **డా జి. వీరభద్రం గురువు**

**బోనకల్, మే 05,(డీడీ9 వార్త):** బోనకల్ గ్రామంలో హిందూ ఐక్యతకు ప్రతీకగా హిందూ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హిందువులు హాజరై, గ్రామంలో భక్తి వాతావరణాన్ని సృష్టించారు. సమ్మేళనంలో పాల్గొన్న భక్తులు హిందూ ధర్మం, సంస్కృతి పరిరక్షణపై ఉత్సాహంగా ప్రసంగించి, ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహ భరితంగా కొనసాగి,హాజరైన ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించింది.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ జీ.వీరభద్రం గురువు హిందూ సమాజం ఐక్యత,సంప్రదాయాల పరిరక్షణ, యువత బాధ్యతలపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.హిందువులు కలిసికట్టుగా ముందుకు సాగితే సమాజంలో మరింత బలం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్య వక్తగా పాల్గొన్న ఫణిభట్ల రాజేశ్వర శాస్త్రి రామాయణం మరియు మహాభారతంలోని మహత్తర సందేశాలను విశదీకరిస్తూ,ధర్మం,న్యాయం, కర్తవ్యబోధపై సమగ్రంగా వివరించారు. ఆయన ప్రసంగం శ్రోతలను ఆలోచింపజేసి ఆధ్యాత్మిక చైతన్యాన్ని రేకెత్తించింది.మహిళ వక్తగా పాల్గొన్న వాణి మహిళల మాతృశక్తి,సమాజ నిర్మాణంలో వారి పాత్ర, సంస్కృతి పరిరక్షణలో మహిళల ప్రాధాన్యతపై హృద్యంగా వివరించారు.ఆమె ప్రసంగం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సభకు శాస్త్రి ,ఉప సర్పంచ్ బానోతు కొండ సభాధ్యక్షులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ హిందూ సమాజం ఐక్యంగా ఉండి సంస్కృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అల్పాహార విందును ఏర్పాటు చేయడం విశేషం గ్రామ ప్రజలు ,యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.  ఈ హిందూ సమ్మేళనం బోనకల్ గ్రామంలో ఐక్యత,భక్తి, సంస్కృతి పట్ల నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది.



## హలో రైతన్న... చలో వరంగల్... రైతుల హక్కుల కోసం

# పెద్ద ఎత్తున రండి – ఎర్రబెల్లి పిలుపు

**పాలకుర్తి మే 05(డిడి 9 వార్త)**

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతు సదస్సు ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం వరంగల్‌లో రేపు నిర్వహించనున్న రైతు సదస్సుకు రైతులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు రైతుల హక్కులు భవిష్యత్తు పరిరక్షణ కోసం ఈ సదస్సు అత్యంత ముఖ్యమని తెలిపారు ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని, "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం - రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడూ బాగుపడలేదు" అని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు రైతుల సంక్షేమం కోసం మార్పు అవసరమని, "మళ్ళీ కేసీఆర్ రావాలి - కాంగ్రెస్ పోవాలి" అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు రైతుల హక్కుల కోసం, వారి భవిష్యత్తు కోసం పెద్ద ఎత్తున సదస్సులో పాల్గొనాలని కోరారు ఈ సందర్భంగా ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేస్తూ, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ సరైన పర్యవేక్షణ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరి కల్లాల వద్దకు వచ్చి రైతుల సమస్యలు వినాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో నీటి, యూరియా, విద్యుత్ కొరతలు పెరిగాయని ఆరోపించారు. పంటలు, నీటి సరఫరా వంటి కీలక అంశాలపై ప్రభుత్వం ఎప్పుడూ సమీక్షలు చేయలేదని విమర్శించారు మొక్కజొన్న కొనుగోళ్లు జరగక రైతులు నష్టపోతున్నారని, గన్నీ బ్యాగుల కొరతతో పాటు రవాణా సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు రైతుల ఆగ్రహానికి భయపడి కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వెళ్లడం లేదని, కొనుగోలు కేంద్రాలను ఒక్క ఎమ్మెల్యే అయినా సందర్శించారా అని ప్రశ్నించారు ఆన్లైన్ విధానం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం, సమస్యలు పరిష్కరించకపోతే రైతుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు




# అక్రమ ఎల్‌ఈడి లైట్లపై పస్రా పోలీసుల ఉక్కుపాదం

- **వాహనదారులకు కౌన్సిలింగ్... నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**
- **పస్రా ఎస్సై తాజుద్దీన్**

**గోవిందరావుపేట, మే 5 (డిడి 9 వార్త)**

రాత్రిపూట రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న అక్రమ ఎల్‌ఈడి లైట్లపై పస్రా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు అధిక కాంతి వెలువరించే ఎల్‌ఈడి లైట్లు అమర్చుకున్న వాహనదారులు వెంటనే వాటిని స్వచ్ఛందంగా తొలగించాలని పస్రా ఎస్సై తాజుద్దీన్ హెచ్చరించారు.

జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఆదేశాలు, ములుగు డీఎస్పీ రవీందర్ సూచనలు, పస్రా సీఐ దయాకర్ పర్యవేక్షణలో పస్రా ప్రధాన కూడలి జాతీయ రహదారిపై విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు.

రాత్రివేళల్లో అధిక కాంతి ఇచ్చే ఎల్‌ఈడి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారుల కళ్లకు ఇబ్బంది కలిగించి, ముందున్న వాహనాలు స్పష్టంగా కనిపించకుండా చేయడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఇలాంటి లైట్లు చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.

వాహనదారులు తమ వాహనాలపై ఉన్న అక్రమ ఎల్‌ఈడి లైట్లను తొలగించి, కంపెనీ ప్రమాణాలకు అనుగుణమైన సాధారణ లైట్లనే వినియోగించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

